నేటి దినపత్రిక
# సూర్య
గురువారం11
జనవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు



# జనవరి 14, 15 తేదీల్లో జీ తెలుగు పండగంటే ఇట్టి వుండాలా మరియు బావ మరదళ్ల సరదా సంక్రాంతి సంబరాలు

**నెల్లూరు,మేజర్‌న్యూస్:**వెండితెర, బుల్లితెరపై ప్రేక్షకులను అలరించే అందాల తారలు అంతా కలిసి ఒకే వేదికపై చేరి ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్న ప్రత్యేక కార్యక్రమం పండగంటే ఇట్టా వుండాలా జనవరి 14న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. యాంకర్ రవి, వర్షిణి ప్రముఖ నటుడు రాజ శేఖర్, ఆయన సతీమణి జీవిత సందడి చేసిన ఈ వేడుక ఆద్యంతం వినోదం, నవ్వులు, ఉత్సాహంతో కోలాహలంగా సాగుతుంది. ఈ కార్యక్రమంలో ముందుగా వాతావరణాన్ని తేలికపరచడానికి అంత్యాక్షరి పోటీ నిర్వహించగా, అందులో పడమటి సంధ్యా రాగం సీరియల్ నటీనటులు, గాయనీగాయకుల మధ్య ప్రధానంగా పోటీ జరుగుతుంది. ఇక, ఆ తర్వాత డ్రామా జూనియర్ కిడ్స్ రాజ శేఖర్, జీవితలకు అంకితమిస్తూ చేసిన స్కిట్ అందరినీ భావోద్వేగానికి గురిచేయడం ఖాయం. ఈ కార్యక్రమంలో వినోదాన్ని రెట్టింపు చేసేందుకు ఫన్-టాస్టిక్ అవార్డుల ప్రకటనతో మరింత సందడి నెలకొంటుంది. చమత్కారంగా మరియు వినోదాత్మకంగా ఉండే ఫెంటాస్టిక్ అవార్డ్స్ లో టీవీ సెలబ్రిటీలు అత్యంత ఉత్తేజకరమైన, ఫన్నీ అవార్డులను తీసుకోడానికి పోటీ పడతారు. వీటిని అత్యంత హాస్యభరితమైన రీతిలో ఎప్పటికీ గుర్తిండేలా అందిస్తారు. ఈ ఫన్-టాస్టిక్ అవార్డుల ప్రదానం తర్వాత ప్రేక్షకులకు మరొక సర్ప్రైజ్ ప్లాన్ చేసింది జీ తెలుగు. సంక్రాంతి అనగానే గుర్తుకువచ్చేది రకరకాల వంటలు, పిండి వంటలు. ఆ సంప్రదాయాన్ని, సంస్కృతిని ఇనుమడించేలా మునుపెన్నడూ లేనివిధంగా రికార్డు సంఖ్యలో 500 రకాల ఆహార పదార్థాలతో తయారుచేసిన అతిపెద్ద థాలీని తయారు చేసింది. రకరకాల ప్రాంతాలకు చెందిన స్వీట్లు, పిండి వంటలు, పచ్చళ్లు, పొడులు, కూరలు.. ఇలా 500 రకాల వైవిధ్యమైన ఆహారపదార్థాలను ప్రత్యేక నైపుణ్యం గల పాకశాస్త్ర నిపుణులతో చేయించి నోరూరించేలా అతిపెద్ద థాలీని వడ్డించి సంక్రాంతి పండుగ విశిష్టతను చాటారు. రెండో రోజు బావ మరదళ్ల సరదా సంబరంగా ప్రసారం కానున్న ఈ కార్యక్రమంలో శ్యామల, సౌమ్య యాంకర్ గా వ్యవహరించగా జీ తెలుగు పాపులర్ నటీనటులతో పాటు ప్రముఖ నటీనటులు రాశి, ఆమని, సుమన్ పాల్గొని వినోదాన్ని రెట్టింపు చేశారు. హనుమాన్' సినిమాలో నటించిన బాల నటులు వేసిన స్కిట్లు, చేసిన అల్లరి ఆద్యంతం వినోదాన్ని పంచుతుంది. ఈ సంక్రాంతి వేడుకలో హనుమాన్ చిత్రబృందం కూడా పాల్గొని ప్రేక్షకులను అలరించనుంది. ఈ జనవరి 14, 15 తేదీల్లో సంప్రదాయం, వినోదం, సంక్రాంతి స్ఫూర్తితో పండుగ జరుపుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. కాబట్టి, ఆనందం, నవ్వులు మరియు మరపురాని ప్రదర్శనలతో జీ తెలుగు అందిస్తున్న ఈ ప్రత్యేక కార్యక్రమాలని పండగ వేళ మీరూ మిస్ కాకండి!




# గొట్టికాటి రవీంద్రారెడ్డిని పరామర్శించిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, పలువురు నాయకులు.



**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలం మొలకలపూడికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు గొట్టికాటి రవీంద్రారెడ్డిని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య,పలువురు వైకాపా సీనియర్ నాయకులు బుధవారం పరామర్శించారు. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న రవీంద్రారెడ్డి బెంగళూరులో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకుని, మొలకలపూడిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,

సూళ్లూరుపేట ఎంపీపీ అనిల్ రెడ్డి, వైకాపా ఓజిలి మండల కన్వీనర్ హరిరెడ్డి,సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి (కిజీఆర్),నాయుడుపేట మండల సీనియర్ నాయకులు కలికి మాధవరెడ్డి (కెఎంఆర్), నాయుడుపేట నవోదయ విద్యాసంస్థల కరస్పాండెంట్ పద్మనాభరెడ్డిలు బుధవారం

చిట్టమూరు మండలం మొలకలపూడికి విచ్చేసి రవీంద్రారెడ్డిని పరామర్శించి, ఆరోగ్య సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న రవీంద్రారెడ్డి త్వరగా ఆరోగ్యంగా కోలుకుని,రెట్టింపు ఉత్సాహంతో మళ్లీ రాజకీయాలలో అందరికీ అందుబాటులో ఉండేలా భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు.

# ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా పోటీలు..



## ఎంపీడీవో గోపి.

**సంగం. మేజర్ న్యూస్.**సంగం లోని స్థానిక జడ్పీ హైస్కూల్లో ఉన్న క్రీడా మైదానంలో ఎంపీడీవో గోపి ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం ప్రారంభించారు.ఆయన ముందుగా వాలీబాల్ క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం వాలీబాల్ ఆటను ఆడి క్రీడాకారులలో ఉత్సాహం నింపారు. గ్రామీణ యువకులను ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు జానకిరామ్ ,మల్లయ్య, ఫిజికల్ డైరెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విజేత స్కూల్ లో ముగ్గుల పోటీలు..



**పొదలకూరు మేజర్ న్యూస్..**స్థానిక విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని విప్రో డిస్టిబ్యూటర్ కీర్తి ఎంటర్ప్రైజెస్ నాగసూరి శ్రీనివాసులు %డ% సన్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించబడ్డాయి. మధ్యాహ్నం 1 గంట నుండి 3 గంటల లోపు పోటీలు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథులుగా వాకాటి శ్రీనివాసులురెడ్డి గారు, మల్లిక చిట్టెమ్మ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఎస్. ఓ రసూల్, ఐ. ఎస్. ఆర్. మోహన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటి బహుమతి ట్రావెల్ బ్యాగ్ ను బండ శేషమ్మ, రెండో బహుమతి కిచెన్ ఎక్స్టెన్షల్ సెట్ ను వి. బుజ్జమ్మ, మూడో బహుమతి క్యాస్రోల్ సెట్ ను కె. శారద లకు అందించారు. అలాగే పాల్గొన్న ప్రతిఒక్కరికి ఆకర్షణీయమైన బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా కరెస్పాండెంట్ జి. కామాక్షి గారు పండుగలు మన దేశ సంస్కృతి అని దానిని కాపాడుకోవడం భారత పౌరులుగా మన బాధ్యత అని తెలిపారు. హెడ్ మిస్ట్రెస్ టి. స్వప్న గారు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపారు. అకడమిక్ డీన్ పి. కవిత గారు ఎగుర వేసిన పతంగులను ఉద్దేశించి విద్యార్థులు కూడా తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భాదిత రైతులను పరామర్శించిన బొల్లినేని





**కొండాపురంమేజర్ న్యూస్:**కొండాపురం మండలంలోని సాయిపేట పంచాయతీ ఇసుక పాలెం గ్రామంలో మంగళవారం అగ్నికి ఆహుతి అయిన వరిగిడ్డివాము లకు చెందిన రైతులను ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే , టిడిపి ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు బుధవారం పరామర్శించారు. మంగళవారం సాయంత్రం ఇసుక పాలెం గ్రామానికి చెందిన గనిపినేని కొండబాబు, గనిపినేని మధు అనే రైతులకు చెందిన 17 ఎకరాలలోని వరిగడ్డి అగ్నికి ఆహుతి అయింది. విషయం తెలుసుకున్న బొల్లినేని వెంకట రామారావు బుధవారం సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. అనంతరం కొండాపురం తహశీల్దార్ తో ఫోన్లో మాట్లాడేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేక పోవడం తో డిప్యూటీ తాసిల్దార్ తో మాట్లాడారు . రైతులకు జరిగిన నష్టం వివరాలను జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపాలని ఫోన్లో కోరారు. తాను కూడా కలెక్టర్ తో మాట్లాడి బాధితులను ఆదుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల తెలుగుదేశం అధ్యక్షుడు మామిళ్ళపల్లి ఓంకారం, వల్లూరు వెంకటేశ్వర్లు, కుంకు మోహన్ రావు, ఇర్ల మహేశ్వరరావు, జిల్లా నాయకులు చెరుకూరు వెంకటాద్రి, యారవ కృష్ణయ్య, రైతు నాయకుడు పోలినేని రమేష్, నర్రా చెంచు నాయుడు తోపాటు పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాండిచ్చేరి నుండి అక్రమంగా తరలిస్తున్న 124 మద్యం బాటిల్లు పట్టివేత





**తడ మేజర్ న్యూస్:** పాండిచ్చేరి నుండి ఆంధ్రాకు అక్రమంగా ట్రావెల్స్ బస్సులో మద్యం తరలిస్తుండగా తడ పోలీసులు పట్టుకున్న సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది నాయుడుపేట డివిజన్ డిఎస్పి ఎం రాజగోపాల్ రెడ్డి సమాచారం మేరకు 2024 లో జరగనున్న ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లా ఎస్పీ పి పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నాయుడుపేట డిఎస్పి రాజగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో ట్రైనింగ్ డిఎస్పి పి సింధు ప్రియా సూళ్లూరుపేట సిఐ శ్రీ మధుబాబు తడ ఎస్సై జేపీ శ్రీనివాసులు రెడ్డి వారి సిబ్బంది తడ భీములవారిపాలెం ఉమ్మడి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా చెన్నై నుండి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో నుండి దిగి అనుమానాస్పదంగా తిరుగుతున్న బాపట్ల జిల్లా రాంబోట్ల వారి పాలెం గ్రామానికి చెందిన జూపూడి బేబీ శ్వరరావు ను అదుపులో తీసుకొని విచారించగా బస్సులో అక్రమంగా నాలుగు బాక్సుల్లో తరలిస్తున్న 114 ఫుల్ బాటిల్ లు 10 క్వార్టర్ బాటిల్లు మొత్తం 124 మద్యం బాటిల్లు ఉన్నట్లు గుర్తించామని పాండిచ్చేరిలో వాటి విలువ 66 వేల 760 రూపాయలు కాగా ఆంధ్రప్రదేశ్లో వాటి విలువ 1, లక్షా 30వేల 360 రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు ఈ మద్యం అక్రమ రవాణాపై లోతుగా విచారించి ట్రావెల్స్ బస్సు వారికి ఏమైనా సంబంధం ఉందా ఎన్ని రోజులుగా ఈ అక్రమ దందా జరుగుతుందే అనే దానిపై లోతైన విచారణ చేపట్టనున్నామని డిఎస్పి పేర్కొన్నారు. సెక్షన్ 7 ఏపీ ప్రోహిబిషన్ యాక్ట్ ప్రకారం నిందితున్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు ఈ తనిఖీలలో తడ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ శ్రీ కుమార్ రెడ్డి వై విజయకుమార్ వై నాగార్జున పి రామయ్య కే శ్రీనివాసులతోపాటు ఏ ఆర్ కానిస్టేబుళ్లు ఉమ్మడి తనిఖీ కేంద్ర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

## క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుంది



**ఉదయగిరిమేజర్ న్యూస్.** క్రీడలతోమానసికోల్లాసం కలుగుతుందని జిల్లా సోషల్ వె ల్ఫేర్ ఆఫీసర్ మరియు జోనల్ నోడల్ అధికారి వెంకటయ్య పేర్కొన్నారు. ఆయన బుధవారం ఉదయగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎంఆర్ఆర్ డిగ్రీకళాశాల క్రీడా ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారుల్లోవున్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈపోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదన్నారు. క్రీడాకారులు ప్రభుత్వం అందించే అవ కాశాలను ఉపయోగించుకోవాలన్నారు. సచివాలయ స్థాయిలో విజయం సాధించిన జట్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించాలన్నారు. ఈపోటీలు ఉత్సాహవాతావరణంలో జరుగు తున్నాయన్నారు. ప్రతి ఒక్కరు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పి.సామ్రాజ్యం, జడ్పీకో ఆప్షన్ సభ్యులు గాజుల, తాజాద్దీన్, ఎంపీడివో డీ.ఈశ్వరమ్మ, ఎంఈవోటి.శ్రీనివాసులు, కళాశాలవైస్ ప్రిన్సిపాల్ న రసింహులు, నాయకులు ఎం. లక్ష్మయ్య, తది తరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలి



**ఉదయగిరిమేజర్ న్యూస్.** మండలంలో 28రోజులుగా సమ్మెచేస్తున్న అంగన్వాడీ కార్యక్షలు, ఆయాలకు,మహిళా పోలీసులు, వీఆర్వోలు,ప్రభుత్వ ఆదేశాల మేరకు షోకాజ్నోటీసులు జారీచేయాలని తహశీల్దార్ సానా.శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం తన కార్యాలయంలో విఆర్వోలు సచివాల య సిబ్బంది,మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ సమ్మెచేస్తున్న వారికి సచివాలయ సిబ్బందిషోకాజ్ నోటీసులు జారీ ప్రక్రియ మంగళవారం నుండి చెపట్టామన్నారు. అంగన్వాడి కార్యకర్తలు నోటీసులు తిరస్కరించిన ఎడల ప్రభుత్వం తీసుకునే చర్యలకు బాధ్యతవహించాల్సివుం టుందన్నారు. నోటీసులు తీసుకున్న కార్యకర్తలు నిర్ణీత సమయంలోగా వారి వివరణ ఇవ్వాల్సివుంటుందన్నారు. మండలంలో వందమంది కార్యకర్తలు, ఆయాలు సమ్మెవేస్తున్నారని, ఇప్పటివరకు 43మందికి నోటీసులు జారీచేశామని మిగిలినవారికి కూడా జారీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ తేజస్వీనితదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధ్యతలకు ఆర్థిక సహాయం

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు నాలుగవ సచివాలయ పరిధిలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అరుంధతివాడ సిద్ధార్థ నగర్ తదితర ప్రాంతాలలో అనారోగ్యంతో బాధపడుతున్న నాలుగు కుటుంబాలకు నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తమ సొంత నిధులను అందించే ఆర్థికంగా సహాయపడ్డారు దాంతో బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు



## రత్నం ఫార్మసీలో ఫ్రెషర్స్ డే వేడుకలు.




**ముత్తుకూరు, జనవరి 10( మేజర్ న్యూస్)** పిడతా పోలూరు గ్రామ పరిధిలోని రత్నం ఫార్మసీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రత్నంఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై ప్రపూర్ణ చంద్ర మాట్లాడారు. ఫార్మసీ రంగానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక ఆదరణ ఉందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ రంగంలో రాణించేవారు నీతి ,నిజాయితీ, క్రమశిక్షణతో ఉండాలన్నారు.ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ తో పాటు మేనేజర్ ఏ సుధాకర్ నాయుడు , ఆర్ ఎన్ డి డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాసులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేనేజర్ ఏ సుధాకర్ నాయుడు మాట్లాడారు. ఫార్మసీలో అనేకమంది ఉన్నత స్థాయికి చేరుకున్నారని అన్నారు. ఫార్మసీలో రాణించడం ఒక అదృష్టంగా భావించాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి చక్కగా చదువుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకులు వేళ్ళపాలెం సంపత్ రెడ్డికి భాజపా అధ్యక్ష పదవి.

### హర్షం వ్యక్తం చేసిన పార్టీ కార్యకర్తలు.



**ముత్తుకూరు, జనవరి 10 (మేజర్ న్యూస్)** తిరుపతి జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా మామిడిపూడి గ్రామానికి చెందిన ఆ పార్టీ యువ నాయకులు వేళ్ళపాలెం సంపత్ రెడ్డి నియామకం కావడం జరిగింది. తిరుపతి భాజపా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప బుధవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. చిన్న వయసులోనే ఆయనకు పార్టీ కీలకమైన మండల బాధ్యతలు కట్టబెట్టింది. ఈ నేపథ్యంలో సుమారు 15సంవత్సరాలపాటు ఆయన సేవలందించారు. ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ తో పాటు భారతీయ జనతా పార్టీ యువ మోర్చా కార్యవర్గంలో బాధ్యతలు నిర్వహించారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత గుర్తించి అధ్యక్ష పదవిని అధిష్టానం ఇచ్చింది. ఈ సందర్భంగా మామిడిపూడి గ్రామస్తులతో పాటు పార్టీ కార్యకర్తలు అనుబంధ కమిటీలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వేళ్ళపాలెం మాట్లాడారు. పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్పకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అధ్యక్షులు వేళ్ళపాలెం పేర్కొన్నారు.

## డీకే డబ్ల్యూ కళాశాలలో పట్టభద్రుల దినోత్సవం.

**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని డీకే ప్రభుత్వ మహిళ కళాశాల 2019-2022 బ్యాచ్ లో ఉత్తీర్ణత సాధించిన డిగ్రీ విద్యార్థుల కొరకై,2024 ఫిబ్రవరి మొదటి వారంలో గ్రాడ్యుయేషన్ డే 4వ పట్టభద్రుల దినోత్సవం జరుపనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. గిరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్స్ పొందగోరు విద్యార్థులు,19-01-2024 లోపల దరఖాస్తు చేసుకొనవలయునని తెలియజేశారు. వివరాలకు కళాశాల వెబ్ సైట్ www.dkwgdcnellore.ac.in ను సంప్రదించగలరని తెలియజేశారు.

## ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలు ప్రారంభం



**వింజమూరు మేజర్ న్యూస్** ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీ లు స్థానిక బాలుగా ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభమయ్యాయి ఈ పోటీలను ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని మీలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి శారీరక దారుఢ్యానికి సహాయపడతాయని తెలిపారు క్రీడాకారులకు క్రీడలు జీవనోపాధిని కూడా కలిగిస్తాయని అలాంటి క్రీడలను ఎంతో నైపుణ్యంతో ఆడాలని సూచించారు క్రీడల వల్ల దేశానికి గర్వకారణంగా నిలువచ్చని తెలిపారు గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర అని కార్యక్రమాన్ని అమలుపరుస్తున్నారని క్రీడల్లో అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారన్నారు ఆయన ఆలోచన వాస్తవరూపం దాల్చేందుకు క్రీడాకారులు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు మొదటి రోజున మండల స్థాయిలో కబడ్డీ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి 11 టీం లో ఈ పోటీలలో నిలిచాయి బాలుర విభాగం కబడ్డీలో సచివాలయం 4 టీం సభ్యులు ప్రథమ విజేతగా నిలిచారు ద్వితీయ విజేతగా రెండవ సచివాలయం టీం గెలిచింది బాలికల విభాగంలో వింజమూరు రెండో సచివాలయం ప్రథమ విజేత ఐదో సచివాలయప్ప టీం ద్వితీయగా నిలిచింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం రాజేష్ బాబు డి బి సి డబ్ల్యూ ఓ వెంకటయ్య పీడీలు ఎన్ ప్రభాకర్ రెడ్డి ఎం తిరుపాల్రెడ్డి పీఈటీలు కృష్ణ రజిని విలాషిని అంజయ్య మాచర్ల నాయకులు జెడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి సర్పంచి ఎన్ సుజనా జె సి ఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్ రెడ్డి మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసరెడ్డి సొసైటీ చైర్మన్ మలి రెడ్డి విజయకుమార్ రెడ్డి గణపం రమేష్ రెడ్డి మద్దూరు బాలకృష్ణారెడ్డి ఆనంగి రాజేష్ ఆనంగి సురేష్ మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఏనిమి రెడ్డి కొండలరావు తదితరులు ఉన్నారు

## ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

### కొడవలూరు దామోదర్ రెడ్డి



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు లోని డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ బాలుర గురుకుల పాఠశాల క్రీడా మైదానం లో బుధవారం మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని వాకాడు సోసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు క్యాప్ లు, టీ షర్ట్ లు అందజేశారు. క్రీడాకారుల నుద్దేశించి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సీ ఎం వై యస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ను గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామీణ యువత ను ప్రోత్సహించెందుకు మొదట సచివాలయం పరిధిలో క్రీడాకారులు కు వివిధ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎంపీడీఓ తోట గోపినాథ్ మాట్లాడుతూ సచివాలయం స్థాయిలో కోకో, క్రికెట్, కబడ్డీ, బాల్ బ్యాట్మెంటన్ పోటీలు పూర్తి అయ్యాయని మండల స్థాయిలో 10,11,12 తేదీ లలో ఆటల పోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ తోట గోపినాథ్, వాకాడు ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, సచివాలయం కార్యదర్శి ఉమా మహేశ్వర రావు, తూపిలి గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని నాలుగవ సచివాలయ పరిధిలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు అలాగే ప్రజలు ఉన్న సమస్యలను కూడా తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు గడచిన నాలుగున్నర ఏళ్లలో ప్రతి పేదవాడు చదువుకోవాలని ఉద్దేశంతో అమ్మ ఒడి వసతి దీవెన విదేశీ విద్య తదితర పథకాలను అమలు చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు గతంలో ఏ ప్రభుత్వం కూడా అందించని సంక్షేమ పాలనను జగన్ అందిస్తున్నారని తెలిపారు రాష్ట్రంలోని 175 స్థానాలకు 175 స్థానాల అభ్యర్థులను గెలిపించుకొని జగనన్నకు నూతన సంవత్సర కానుకగా అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాస్ రెడ్డి సొసైటీ చైర్మన్ మలి రెడ్డి విజయకుమార్ రెడ్డి జె సి ఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య సర్పంచి ఎన్ సుజన సొసైటీ డైరెక్టర్ ఆనంగి రాజేష్ మద్దూరు లక్ష్మీప్రసాద్ రెడ్డి రమేష్ రెడ్డి భయపరెడ్డి విజయ కృష్ణారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎన్ రాయుడు సూరం వినోద్ రెడ్డి మోర పెద్దన్న షేక్ తాడిచెట్ల కాలేశా అంకెనపల్లి నరసింహారెడ్డి దొంతి రెడ్డి జై సింహా రెడ్డి షేక్ నజీర్ తదితరులు ఉన్నారు

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో పేదలకు నిత్య అవసర సరుకుల టోకెన్లు పంపిణీ-ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ముక్కాల ద్వారకనాథ్.





**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు నగరంలోనిశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు పేదలకు నిత్య అవసర సరుకుల టోకెన్లు పంపిణీ జరిగింది. ఈనెల 13వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు ఎస్.బి. యస్ కళ్యాణ మండపం నందు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మన సంక్రాంతి పండుగ మన పెద్దల పండగ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమంలో 600 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ముక్కాల ద్వారకనాథ్ అన్నారు. టోకెన్లు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఆరోజు ఈ యొక్క కార్యక్రమానికి వచ్చి నిత్యావసర సరుకులు తీసుకుని వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ వైస్ ప్రెసిడెంట్ కోటా సూర్యనారాయణ , నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పేర్ల సీతారామ రావు , కార్యదర్శి బైసాని జ్యోతి ప్రసాద్ , శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారి దేవస్థానం చైర్మన్ శ్రీరామ్ సురేష్ , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్లను అడ్డుకున్న కార్మికులు



**వెంకటగిరి మేజర్ న్యూస్** వెంకటగిరి మున్సిపాలిటీలో కార్మికులు సమ్మె కారణంగా పురవీదులలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయింది. పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసేందుకు స్థానిక కౌన్సిలర్లే స్వయంగా చీపుర్లు పట్టారు. శుభ్రం చేస్తున్న ప్రదేశానికి కార్మికులు వెళ్లి కౌన్సిలర్లను అడ్డుకున్నారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు పట్టణంలోని చెత్తను శుభ్రం చేసేదానికి ఒప్పుకోమని నిరసన తెలిపారు. పట్టణంలో పేరుకుపోయిన పారిశుధ్యాన్ని యంత్రాల సహాయంతో శుభ్రం చేస్తున్న ప్రయివేట్ కూలీలను కూడా కార్మికులు అడ్డుకున్నారు. పేరుకుపోయిన చెత్తలో కూర్చుని నినాదాలు చేశారు. దీంతో రంగప్రవేశం చేసిన పోలీసులు పరిస్థితి విషమించకుండా కార్మికులను చెల్లాచెదరు చేసి దగ్గరుండి పారిశుద్ధ్య పనులు చేయించారు.

## నూతన పింఛన్ ను అందజేసిన సర్పంచ్

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని పునబాక గ్రామం నందు నూతనంగా మంజూరైన నాలుగు పింఛన్లను సర్పంచ్ తుపాకుల చిత్ర చేతుల మీదగా పింఛన్దారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పకుండా ప్రతి హామీని నెరవేర్చారని వారు తెలిపారు . రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రి చేసుకోవాలని పింఛన్దారులకు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కన్నలి కుమార్ స్వామి . పునబాక సచివాలయ కన్వీనర్ అట్ల కిష్టయ్య వాలంటీర్ మమత కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



### సిమెంటురోడ్లు నిర్మాణం -సైడుకాలువలు శూన్యం

### -దుర్గంధం మధ్య జీవనం

### -పట్టించుకోని ప్రభుత్వం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** స్వచ్ఛత .. పరిశుభ్రత... వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత.... స్వచ్ఛభారత్..... మన ఊరు-మనపరిశుభ్రత..... స్వచ్ఛసంకల్ప తదితర అనేకానేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నా, ప్రభుత్వం ప్రజల కనీసవసతుల కల్పనకు వివిద రకాలుగా నిధులు వెచ్చిస్తున్నా, ఎస్సీ, ఎస్టీల ప్రాంతాల్లో పనులకోసం ప్రత్యేక నిధులిచ్చే పథకాలు ప్రవేశపెడుతున్నా ఆత్మకూరుకు కూతవేటు దూరంలో ఉన్న నువ్వురుపాడు అరుంధతీయ కాలనీ మాత్రం కనీసవసతులకు నోచుకోవడంలేదు. ఆ కాలనీవాసుల ఆవేదన అంతాఇంతా కాదు. నాయకులు, అధికారులు తమ కాలనీ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారా, వివక్ష చూపుతున్నారా అర్థం కావడం లేదని అంతర్మధనంతో కుమిలిపోతూ ఆరేళ్లపాటు అరిచిగీపెట్టగా ఎట్టకేలకు సిమెంటురోడ్లు నిర్మించారు. అయితే సైడుకాలువలు నిర్మించనందున కాలనీలో ఆరోగ్యపరిస్థితి మాత్రం యధాతథంగా ఉంది. రోడ్లు, సైడు కాలువలు లేక నానా అవస్థలు పడుతున్నామని చెబుతుండేవారు నేడు సైడుకాలువలు కావాలంటున్నారు. దాదాపు40కుటుంబాల దళితులు దశాబ్దాల తరబడి నివాసాలుంటున్న ఈకాలనీలో ఒకటి మాత్రం సిమెంటు రోడ్లు నిర్మించగా మిగతా అన్నీ నిలువు, అడ్డ రోడ్లన్నీ మట్టిరోడ్లే కావడంతో నాలుగు చినుకులు పడినా అడుగుపెట్టలేని పరిస్థితి, అంచులో రాళ్ళు వేసుకొని నడుస్తూ అగచాట్లు పడుతుండేవారు. సైడు కాలువలు లేనందున వారే రోడ్ల అంచున కాలువలు తీసుకోగా మురుగునీరు ఆకాలువల్లో నిల్వ ఉంటూ దుర్గంధం వెదజల్లుతుంటాయి. ఈకాలనీకి రెండు వైపుల పంటకాలువలు, మరో రెండు వైపుల పంటపొలాలు ఉన్నందున ఈ సైడు కాలువల్లో మురుగు నీరు వెలుపలికి వెళ్ళే పరిస్థితి లేక ఎక్కడిక్కడే నిల్వ ఉంటూ అత్యంత దుర్గంధభరితంగా ఉంటున్నాయి. దాంతో వారంతా అనారోగ్యకర వాతావరణంలో నివాసాలుంటూ కాలం గడుపుతున్నారు. ఒక నెలకాదు, ఒక సంవత్సరం కాదు, దశాబ్దాలతరబడి వారు తమ గోడును అధికారులకు, నాయకులకు విన్పించేలా అరిచిగీపెడు తుండేవారు. ఎన్నికల సమయాల్లో మాత్రం వారంతా దయనీయమైన పరిస్థితిని నాయకులకు విన్నవించడం, వారు హామీలిచ్చి వెళ్ళడం, ఆమాటే మరువడం పరిపాటిగా మారింది. ఈకాలనీలో పైడుకాలువల్లో నీరు వెలుపలికి వెళ్ళే పరిస్థితి లేక దోమలు అధికంగా ఉంటాయని, నాలుగేళ్ళ క్రితం ఆరేడు మందికి డెంగ్యు సోకగా చెన్నై, నెల్లూరు ప్రాంతాల్లో అధికవ్యయంతో నయం చేయించుకున్నామని, కూలీనాలీ ద్వారా జీవనం చేసుకుంటున్న పేదలమైన తమగోడును వివిద శాఖల అధికారులకు అప్పట్లో విన్నవించినా ఒక్కరుకూడా తమ కాలనీలో అడుగుకూడా పెట్టలేదని వారు ఆవేదనతో వివరించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తమ గోడు ఆలపించి కాలనీలో దయనీయంగా ఉన్న పరిస్థితిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతూనే ఉండగా ఆరేడునెలల క్రితం కక్షను వీడారో,వివక్షను విడనాడా రో కానీ సిమెంటు రోడ్లు నిర్మించారు. అయితే సైడుకాలువలు నిర్మించనందున రోడ్లకిరువైపులా బురదనీరు,మురుగునీటి బెడద తప్పడంలేదు. దోమల బెడద తీవ్రంగానే ఉంది. అనారోగ్యకర వాతావరణం కొనసాగుతోంది. ఉన్నతాధికారులు స్పందించి సైడుకాలువలు నిర్మించాలని, ఆకాలువలద్వారా నీరు వెలుపలికి వేళ్ళేలా ఏర్పాటు చేయాలని వారంతా కోరుతున్నారు. ఇటీవల ఒక్కో సచివాలయం పరిధిలో ఇలాంటి పనులకుగాను ప్రభుత్వం 20లక్షల రూపాయలు మంజూరుచేసినందున ఈసైడు కాలువల సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# అంగన్‌వాడీల పట్ల కక్షవిడనాడి న్యాయమైన కోర్కెలనుఆమోదించాలి




**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని, అంగన్‌వాడీలపట్ల కక్షసాధింపు విడనాడాలని రైతుసంఘ నాయకులు, విహెచ్‌పిఎస్ నాయకుడు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్‌యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆత్మకూరులో. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మెకు బుధవారానికి 30వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. తమ న్యాయమైన కోర్కెల సాధనకోసం తాము 30రోజులుగా నిరవధికసమ్మె చేస్తున్నామని, అయినా ముఖ్యమంత్రి స్పందించడంలేదని, కానీ అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయాల సిబ్బందిచేత విధులు నిర్వహింపబూనడం, ఈనెల5వతేదీనుండి విధుల్లో చేరకుంటే చర్యలని బెదిరించడం, తాజాగా ఎస్మాచట్టం ప్రయోగించడం, అనంతరం షోకాజ్‌నోటీసులు జారీచేసేలా నిర్ణయించడం, 10రోజులగడువు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటామని చెబుతుండడం తదితర ఉద్యమ అణచివేతచర్యలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వవైఖరిపట్ల వారంతా నిరసనతో గళమెత్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తిస్తున్నారు. తమ పట్ల కక్షసాధింపు ధోరణి విడనాడి న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టుకమిటి ప్రధానకార్యదర్శి పి.రాధ, జిల్లా కౌలురైతుసంఘ ఉపాధ్యక్షుడు గంటా లక్ష్మీపతి, విహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, రైతుసంఘ మండల అధ్యక్షుడు పాపిశెట్టి కృష్ణమోహన్ తదిరులు ప్రసంగించారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ కనీసవేతనాలు చెల్లించాలని, సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్లను ఆమోదించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకుడు గద్దర్‌బాబు,అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటలను,క్రీడలు బహుళ ప్రయోజనకరం - ఎంపిపి "కేతా"







**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆటలు,క్రీడలు విద్యార్థులకు, యువతకు బహుళప్రయోజకరమని, అందరూ ప్రోత్సహించడం అవసరమని ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో, స్థానిక డాక్టర్ ఎస్ఆర్‌జె కళాశాలలో బుధవారం ఆడుదాంఆంధ్రా క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు ఏసిఎస్‌ఆర్‌కాలనీ, నువ్వురుపాడు జట్ల మధ్య పోటీని వేణుగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం వాలీబాల్ వేసి, క్రికెట్ బ్యాటింగ్ చేశారు. ఈసందర్భంగా ఎంపిపి కేతా ప్రసంగిస్తూ ఆటలు,క్రీడలు యువతలో,విద్యార్థుల్లో పోటీతత్వం పెంచుతాయని, ఆరోగ్యం, దేహదారుఢ్యం, క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, మానశికప్రశాంతత చేకూరుస్తాయని, దాంతోపాటు క్రీడలు,ఆటల్లో ప్రావీణ్యత పొందితే ఉన్నత చదువులు, ఉద్యోగావకాశాల్లో ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో అందరూ తమవంతుగా క్రీడలను ప్రోత్సహించాలని విద్యార్థులు, యువత ఆసక్తిచూపి ప్రావీణ్యత సాధించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ఆటలు,క్రీడలను ప్రోత్సహిస్తుంటారని, ప్రత్యేకంగా ఆడుదాంఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరులో తరచూ జిల్లా,రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు నిర్వహించడం, నేడు ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు నిర్వహించడం సంతోషదాయకమని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలు కూడా క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా కార్యక్రమాలు,పోటీలు నిర్వహించేలా చేస్తున్నారని, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కూడా ఆటలు,క్రీడల ప్రోత్సాహానికి మరింతగా కృషిచేస్తున్నారని, సహకరిస్తున్నారని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో శాప్‌డైరెక్టర్ కాలువనరశింహులు, ఆత్మకూరు డాక్టర్ ఎస్‌ఆర్‌జె డిగ్రీకాలేజి పి.డి సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉన్నతపాఠశాల పి.డి తిరుపతయ్య, ఇతర పిడిలు షరీఫ్, కృష్ణయ్య, మహిమలూరు పంచాయతీ కార్యదర్శి పి.భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి, సచివాలయాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు కాపాడే శక్తి ఒక్క రక్తదానానికే ఉంది





### -జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

### సామాజిక సమతా సంకల్పంలో

### మూడోరోజు రక్తదానశిబిరం

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** అన్నిదానాల్లోకెల్లా రక్తదానం ఎంతో గొప్పదని, రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లేనని జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. బుధవారం ఉదయం నెల్లూరు నగరంలోని ఎన్‌జివో హోంలో జిల్లా యంత్రాంగం, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, మేయర్ స్రవంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ఈనెల 19న విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణను పురస్కరించుకుని అంబేద్కర్ స్ఫూర్తి దశదిశలా చాటేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన రావడం చాలా సంతోషంగా వుందన్నారు.

**జిల్లావ్యాప్తంగా రక్తదాన శిబిరాలు : జాయింట్ కలెక్టర్**

సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా మూడోరోజు జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. అంబేద్కర్ సేవలకు మనం ఇచ్చే నిజమైన నివాళి సేవా కార్యాక్రమాలు నిర్వహించడమేనని జేసీ ఈ సందర్భంగా చెప్పారు.

**సామాజిక సాధికారతకు పెద్దపీట వేసిన సీఎం : మేయర్ నగర మేయర్ పోట్లూరి**

స్రవంతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిస్తూ సామాజిక సాధికారతకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. విజయవాడ నలువైపులా ఏ దిక్కున చూసిన కనపడేలా 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ నిలువెత్తు రూపాన్ని ఏర్పాటు చేయడంతో ఆ విగ్రహాన్ని చూసిన వెంటనే మనసులో ఆయన స్ఫూర్తి, దేశానికి చేసిన సేవలు గుర్తువస్తాయన్నారు. ఆ మహనీయుని త్యాగానికి గుర్తుగా భావితరాలకు ఆయన స్ఫూర్తి తెలిసేలా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పల్ల ముఖ్యమంత్రికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఫ్లెక్సీలో సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, రెడ్‌క్రాస్ సిబ్బంది, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# మట్టిలోని మాణిక్యాలను వెలికితీయడమే ఆడుదాం ఆంధ్రా : కామిరెడ్డి

### మండల కన్వినర్ ఆధ్వర్యంలో

### మండల స్థాయి పోటీలు ప్రారంభం

### ముఖ్యఅతిధులుగా పాల్గొన్న కామిరెడ్డి

### పండుగ వాతావరణంలో క్రీడాపోటీలు

### చెంబేడు లో వెల్లువెత్తిన క్రీడాభిమానం



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మట్టిలోని మాణిక్యాలను వెలికితీయడం కోసం, గ్రామస్థాయి క్రీడాకారులను దేశస్థాయికి పంపించే విధంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమమును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంబేడు నందు మండల స్థాయి క్రీడా పోటీలను వైసీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో పండగ వాతావరణం వలె ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి హాజరయ్యారు. క్రీడాకారులకు టోపీలు యూనిఫామ్ ను అందజేసి జాతీయ జెండాను ఎగరవేసి వాలీబాల్ క్రికెట్ క్రీడలను రిబ్బన్ కటింగ్ చేస్తూ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా దేశ చరిత్రలో చెప్పుకునే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం యువత కోసం ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. గ్రామస్థాయిలో క్రీడాకారులు తమ సత్తా చాటి మండల స్థాయికి ఎంపికైన వారికి అభినందనలు తెలిపారు. మండల స్థాయి పోటీలు నేటి నుండి 20వ తేదీ వరకు ఉంటాయని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా క్రీడాకారులు ఘర్షణకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి వరకు వెళ్లి మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పొలంరెడ్డి శేఖర్ రెడ్డి , వైస్ ఎంపీపీ బెల్లపు వెంకట రాఘవరెడ్డి ఎంపీడీవో కే సురేష్ బాబు, నాయకులు మాతయ్య ,శ్రీపురం మునిరాజ, పరంధాం నాయుడు , మురళి, సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# "విజ్ఞాన్" లో సందడిగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

### ఘనంగా వేడుకలు నిర్వహించిన నిర్వాహకులు..

**పొదలకూరు మేజర్ న్యూస్..** సంస్కృతీ సంప్రదాయాలను అందరూ కాపాడాలని విజ్ఞాన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మూలంరెడ్డి.సుధాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ ఏ. సుబ్బారావు అన్నారు.బుధవారం స్థానిక విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.గొబ్బెమ్మ ను ఏర్పాటు చేసి ,విద్యార్థులంతా కలిసి గొబ్బిళ్ళు తట్టారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి నారాయణరెడ్డి ,అకాడమిక్ ఇన్చార్జ్ కృష్ణ మాట్లాడుతూ మన



పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంక్రాంతి వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలకు నోటీసులు జారీ

**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండలంలో సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు బుధవారం విఆర్వోలు నోటీసుల జారీ ప్రక్రి చేపట్టారు. ఈసందర్భంగా గండిపాలెం విఆర్వో బిల్లుపాటి. వెంకటే శ్వర్లు గం డిపాళెం, వెంగళరావునగర్ కార్యకర్తలు, ఆయాలు సమెలో పాల్గొని వుండడంతో వారికి షోకాజ్ నోటీసులు జారీచేయబోగా వారు తిరస్కరించారు.దీంతో ఆయన అంగన్వాడీ కేంద్రంలో, కార్య కర్తలు, ఆయాల ఇంటివద్ద గోడలకు నోటీసులు అంటించారు

# సీడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

**ఉదయగిరిమేజర్ న్యూస్.** ఉదయగిరి ఆర్టీసీ డిపోలో ప్రఉణికుల, ప్రజల సౌకర్యార్థంగురువారం డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ఎం, శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమ ఉదయ 11 నుండి 12గంటలవరకు జరుగుతుందన్నారు. ఉదయగిరి ప్రాంత ప్రయాణికులు, ప్రజలు తమ విలువైన సూచనలు, సలహాలు, ఫిర్యాదులను సెల్ నెంబర్ 9959225095లో సంప్రదించి తెలియజేయాలన్నారు. ఈఅవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రోడ్డు దాటుతుండగా వాహనం ఢీ కొని వ్యక్తి మృతి



**పెళ్లకూరు మేజర్ న్యూస్:** నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారిపై పెన్నేపల్లి వద్ద ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా నాయుడుపేట నుండి శ్రీ కాళహస్తి వైపు వెళ్తున్న వాహనం ఢీ కొని కుప్పకూలిపోయాడు.సమాచారం అందుకున్న ఎస్సైకె శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తి ని పరశీలించారు. వివరాల్లోకి వెళితే ఎస్సై కథనం మేరకు మండలంలోని శిరసనంబేడు దళిత వాడకు చెందిన మల్లేపల్లి జనార్ధన్ (40) ప్రతిరోజు కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. ఈ క్రమంలో నాయుడుపేట నుంచి తన స్వగ్రామానికి వస్తుండగా మంగళవారం రాత్రి పెన్నేపల్లి వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో నాయుడుపేట నుండి శ్రీకాళహస్తి వైపు వెళ్తున్న టాటా మ్యాజిక్ వాహనం ఢీకొని కుప్పకూలాడు. తీవ్రంగా గాయపడి కొన ఊపిరితో ఉన్న అతనిని మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు నారాయణ ఆసుపత్రికి తరలించారు. చికిత్స తీసుకుంటున్న సమయంలో బుధవారం తెల్లవారుజామున అతను మరణించాడు. మృతదేహాన్ని పోస్టుమర్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమర్టం అనంతరం బంధువులకు మృతదేహాన్ని అప్పగించి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కె శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఆడుదాం ఆంధ్రాకు అతిథిగా నేదురుమల్లి



**డక్కిలి మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్రా క్రీడ పోటీలలో భాగంగా బుధవారం డక్కిలి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న క్రికెట్ పోటీలలో ముఖ్య అతిథిగా వెంకటగిరి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త నేదురుమల్లి.రామ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కొంతసేపు క్రికెట్ బ్యాటింగ్తో క్రీడా మైదానంలో గడిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలు తో పాటు వివిధ రకాల క్రీడలలో యువతలో నైపుణ్యం పెంపొందించుటకు వారిని ప్రోత్సహించుటకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచన విధానం అన్నారు, ఫిబ్రవరి 8న విజయవాడలో 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ కు సంబంధించి కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి తరలిరావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,జె సి ఎస్ మండల ఇంచార్జ్ చింతల. శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ మండల ప్రసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెలికంటి చెంచయ్య,కోళ్లపూడి. వేణుగోపాల్, దువ్వూరు రవీంద్రారెడ్డి,ఎమ్మెల్ నారాయణరెడ్డి,నర్రావుల వేణుగోపాల్, మజ్జిగ శ్రీనివాసులు, నావూరు కోటేశ్వరరావు,రాపూరు చిరంజీవి,కృష్ణ,పులి కరుణాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి,భాస్కర్ నాయుడు,ఘట్టమనేని శ్రీనివాస్ నాయుడు, నాగభూషణం రెడ్డి,సర్వేపల్లి రత్నయ్య, సోషల్ మీడియా కన్వీనర్ లో అనిల్ యాదవ్,పచ్చురు రమేష్ గౌడ్,తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిరకాల వైద్యసేవకుడు కొండయ్య మృతి

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరులో చిరకాలంగా బిఎస్ఆర్ హాస్పిటల్లో కీలక కాంపౌండర్గా ప్రజలకు వైద్యసేవలందిస్తున్న వి.సి.కొండయ్య బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన స్వగ్రామం ఏఎస్పేట మండలం పెద్దబ్బీపురం కాగా 1976నుండి ఆత్మకూరులో దివంగత ఎమ్మెల్యే బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి హాస్పిటల్లో కాంపౌండర్గా చేరి కీలకంగా ఉంటూ ప్రజలకు వైద్యసేవలందిస్తుండేవారు. ఆయన ప్రధానంగా అప్పట్లో డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి, డాక్టర్ బొమ్మిరెడ్డి రవీంద్రనాథ్రెడ్డిలు ఆపరేషన్లు చేసేసమయంలో మత్తుడాక్టర్గా వ్యవహరిస్తుండేవారు. ప్రస్తుతం బిఎస్ఆర్ హాస్పిటల్ నిర్వహిస్తున్న డాక్టర్ రవీంద్రనాథ్రెడ్డి సతీమణి డాక్టర్ ఏ.షకీలా రోగులకు చేసే ఆపరేషన్లకు కొండయ్య కీలకసహకారమందిస్తుండేవారు. ఆయన ఆయుర్వేద వైద్యుడుగా కూడా సర్టిఫికేట్ పొంది ప్రజలకు ప్రాథమిక



వైద్యసేవలందిస్తుండేవారు. బొమ్మిరెడ్డి కుటుంబానికి అత్యంత ప్రీతిపాత్రుడుగా, ప్రజలకు విశేషవైద్యసేవలందించే కాంపౌండర్ కొండయ్యగా, మత్తుడాక్టర్గా పేరుగాంచారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి డాక్టర్ షకీలా, హాస్పిటల్ వైద్యసిబ్బంది, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, బంధుమిత్రులు ప్రగాఢసంతాపం వ్యక్తం చేసి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

# కనుమరుగవుతున్న కాటుకపాపన్నలు

## -ఎస్సీల జాబితా అంశం అయోమయం

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** సమాజంలో గతంలో విశేషాదరణపొందిన కాటుకపాపన్నలు క్రమీణా కనుమరుగవుతున్నారు. ఆత్మకూరులో ఓ వ్యక్తి కాటుకపాపన్న వేషధారణలో వీధివీధినా తిరుగుతూ యాచిస్తుండగా ఆయనను పలకరిస్తే తమ ఆవేదనను, గోడును వెళ్ళగ్రక్కాడు. శ్రీశైలంకు చెందిన మారెప్ప అనే వ్యక్తి నల్లకోటు, మెడలో వివిద రుద్రాక్షలు, దండలు, ముఖాన కాటుకతో ఉంటూ తిరుగుతుండగా ఆయనను మేజర్న్యూస్ పలకరిస్తే పుట్టెడు కష్టాలను వివరించారు. తాము బుడబుక్కల జాతులవారమని, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప, నెల్లూరు, గుంటూరు, ప్రకాశం, కృష్ణా తదితర జిల్లాల్లో వేలాదిగా తమ జాతులవారున్నారని, శ్రీశైలంలో తాము దాదాపు 500కుటుంబాలవారం ఉన్నామని, గతంలో జిల్లాలవ్యాప్తంగా కటుకపాపన్న వేషధారణలతో పర్యటించేవారమని, గారడిచేస్తూ జాతకాలు చెబుతూ సంభావనలు స్వీకరించేవారమని, ఒక్కో గ్రామంలోనే వారంరోజులు ఉంటూ గ్రామశివార్లలో పాఠశాల వరండాలు, చావడులు, పంచాయతీకార్యాలయాలు, దేవాలయాల ప్రాంగణాల్లో తలదాచుకుంటూ రెండు,మూడునెలలపాటు వివిద ప్రాంతాల్లో పర్యటించి సంపాదించుకున్న ధాన్యం, నగదులతో ఊరుచేరుకొని జీవనం సాగించేవారమన్నారు. గతంలో తాము గ్రామాల్లో తిరుగుతంటే తమను చూడగానే చిన్నా,పెద్దా తేడా లేకుండా తమ వద్ద గుమికూడేవారని, తమ సంపాదన గిట్టుబాటుగా ఉండేదని, కులవృత్తిగా సాగించేవారమని, కొంతకాలంగా టివిలు, మొబైల్ఫోన్ల ప్రభావం, క్రమీణా తమ గారడిలను తిలకించి ఆస్వాదించే పరిస్థితి గణనీయంగా తగ్గడంతో తాము ఈ వృత్తిని సాగించే అవకాశం లేక, ఇతరత్రా పనులు చేసుకోలేక, ఆర్థికవసతిలేక ఏదేని వ్యాపారాలు చేసుకోలేక ఇబ్బందిపడుతున్నామని మారెప్ప వివరించారు. అదీగాక తమ కులాన్ని ఎస్సిల జాబితాలో చేర్చామని పాలకులు చెబుతున్నా అధికారులు ఆమేరకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని, తెలంగాణాలో మాత్రం తమ కులం ఎస్సీల జాబితాలో ఉండగా మనరాష్ట్రంలో లేదని, అప్పట్లో వైఎస్ జగన్మోహన్రెడ్డి తమకు హామీ ఇచ్చినా అమలుకునోచుకోలేదని, పేదలమైన తాము కొంత చందాలు వేసుకొని రాజధానిలో పాలకులకు మొరపెట్టుకున్నామని, పలుదపాలు ఆందోళనలు



చేశామని, అయినా ఫలితం లేకపోయిందని, రానున్న సంక్రాంతి అనంతరం మళ్ళీ ఓమారు ఆందోళన చేసేలా తమ పెద్దలు యోచిస్తున్నారని మారెప్ప పేర్కొన్నారు. తమ బిడ్డలను ఉన్నంతలో వ్యయం చేసి చదివించుకున్నామని, వారికి ఉద్యోగావకాశాలు లేక, రిజర్వేషన్ సౌకర్యం లేక నిరుద్యోగులుగా ఉంటున్నారని, కొందరు మాత్రం చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటున్నారని, తాము ఆదరణలేకున్నా ఆనవాయితీగా అక్కడక్కడ యాచన సాగిస్తున్నామని, ఆత్మకూరులో రెండురోజులుగా తిరుగుతుండగా తమ గారడిని చూసే వారు లేకపోగా తగిన సంభావనలు కూడా గిట్టుబాటుగా లభించడం లేదని మారెప్ప ఆవేదనతో తెలిపాడు, ఇలాంటి వారి గోడును ప్రభుత్వంలోని పాలకులు యోచించి తగినరీతిలో ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### అవసాన దశలో ఆర్థిక భరోసా కు నూతన పెన్షన్లు.కౌన్సిలర్ షేక్ షబ్బీర్.



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):**నాయుడుపేట మున్సిపాలిటీలోని 14 వ వార్డులో నూతనంగా మంజూరైన పింఛన్లను ఏడు మంది లబ్ధిదారులైన షేక్ ఆశ, పి డిల్లయ్య, షేక్ గౌస్ బాషా, ఎం రమణమ్మ,కె చెంగయ్య, ఏ శ్రావణి, వి దామోదర్ రావు లకు ఆ వార్డు కౌన్సిలర్ షేక్ షబ్బీర్ బుధవారం నాడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసాన దశలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అనేకమంది వృద్ధులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేశారని తెలిపారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక సహకారంతో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయన వెంట సచివాలయ షేక్ అక్తర్,వెల్ఫేర్ అసిస్టెంట్, సురేంద్ర,వాలంటీర్ సుభాని, తదితరులు ఉన్నారు.

### గండవరం వెంకటసుబ్బారెడ్డికి నివాళులర్పించిన కామిరెడ్డి రాజారెడ్డి.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**వైసిపి సీనియర్ నాయకులు గండవరం వెంకటసుబ్బారెడ్డికి సీనియర్ వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి నివాళులర్పించారు. గండవరం వెంకటసుబ్బారెడ్డి ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. బుధవారం నాయుడుపేట మండలంలోని అయ్యప్ప రెడ్డి పాలెంలో జరిగిన వెంకటసుబ్బారెడ్డి ఉత్తరక్రియల్లో స్థానికు వైసిపి నాయకులతో కలిసి కామిరెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు కే విజయ సారధి రెడ్డి, పి తిరుపాల్, హరినాథ్, పి వంశి కృష్ణారెడ్డి, డివి రమణారెడ్డి, మోహిత్ పాల్గొన్నారు.

### నూతన పింఛన్లు పంపిణీ చేసిన మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరీంభాయి చెంచయ్య.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేట మున్సిపాలిటీలోని 15 వ వార్డులో నూతనంగా నలుగురికి మంజూరైన పింఛన్లను రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరీంభాయి చెంచయ్య,15వ వార్డు కౌన్సిలర్ కె.వరలక్ష్మి లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేశారని తెలిపారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక సహకారంతో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయన వెంట సచివాలయ షేక్ అక్తర్,వెల్ఫేర్ అసిస్టెంట్, సురేంద్ర,వాలంటీర్ ఉన్నారు.

# జగన్ మోహన్ రెడ్డి ఉన్మాదిలా తయారయ్యారు - పట్టాభి



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానసిక పరిస్థితి బాలేదని ఉన్మాదిలాగా తయారై చంద్రబాబు నాయుడు పై రోజుకో తప్పుడు కేసు బానాయిస్తున్నారని నెల్లూరు జిల్లా టీడీపీ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బెయిలు పై విడుదలైన రోజు నుంచి సీఎం జగన్ మానసిక పరిస్థితి ఆందోళనకరంగా మారిందని, ప్రజలు సైతం ఈ విషయాలను చర్చించుకోవడంతో జగన్ కక్షతో రగిలిపోతున్నారని జగన్ మోహన్ రెడ్డి నైజం ఏమిటో రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అర్ధమైందని అన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఒక ఉన్మాదిలా మారి సిఐడి ని వైసిపి అనుబంధ విభాగంగా మార్చుకున్నారని ఆరోపించారు. చంద్రబాబుపై ఆధారాలు లేని తప్పుడు కేసులు బనాయిస్తూ సైకో ఆనందాన్ని పొందుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

## వి ఎస్ యు జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు....

**వి ఎస్ యు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులకు అధ్యాపక ఆధ్యాత్మిక సిబ్బందికి ముగ్గుల పోటీలు నిర్వహించారు.**

**ఈ సందర్భంగా వేడుతున్న వివిధ రంగోలి లను ఒప్పుకొలపతి ఆచార్య జీఎం సుందరవల్లి తిలకించి ప్రత్యేకంగా అభినందించారు.**

**నిత్యం పుస్తకాలతో తరగతి గదుల్లో కుస్తీలు పడే విద్యార్థులు...**

**కావలి మేజర్ న్యూస్:** తమ సృజనాత్మకతను వెలికితీసి అందమైన ముగ్గులను తీర్చిదిద్దుటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భోగి మంటలు అంటించి చీకటిని పారద్రోలి వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు. మనలో వున్న చేద గునాలన్నిటిని భోగి మంటల్లో వేసి ఇతరులకు మంచి చేసే లక్షణాలను సంస్కృతి



సంప్రదాయాలు ఉట్టిపడేలా ముచ్చటగొలిపేలా ముగ్గుల అలంకరణలో విద్యార్థినులు పోటీ పడ్డారు అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి రామచంద్ర రెడ్డి గారు, ప్రిన్సిపాల్ ఆచార్య జి విజయ ఆనంద కుమార్ బాబు, డీన్ ఆచార్య సుజా ఎస్ నాయర్, ఫైనాన్స్ ఆఫీసర్ చాముండేశ్వరి గారు, డా. టి విమల, డా. సుధ మరియు జయంతి జడ్జెస్గా వ్యవహరించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. కే. సునీత మరియు డా. ఉదయ్ శంకర్ అల్లం కార్యనిర్వాహణాధికారులుగా వ్యవహరించారు.

# మరోసారి జగన్ ప్రభుత్వం ఖాయం



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**అన్ని వర్గాల సంక్షేమానికి నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని రేబాల వారి వీధిలో ఉన్న ఆయన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అంగన్వాడీలు, పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలోనేనని వివరించారు. కొంతమంది కార్మికులను రెచ్చగొట్టి ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారని ఇకనైనా అంగన్వాడీలు, పారిశుద్ధ్య కార్మికులు వాస్తవాలు గమనించాలని సూచించారు.

**-అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులను రెచ్చగొడుతున్నారు**

**-సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి**

## వైసీపీని శాశ్వతంగా సాగనంపుదాం

**-మాజీ ఎమ్మెల్యే బొల్లినేని**



**ఉదయగిరి మేజర్ న్యూస్.**రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని శాశ్వితంగా సాగనం పదామని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయగిరి పట్టణం యాదవవీధిలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పీ.చెంచలబాబుయాదవ్, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు వికాసహరికృష్ణలతో కలిసి బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజాదీవెన యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బొజ్జా శ్రీనివాసులుఆధ్వర్యంలో వైసీపీ నాయకుడు ఉప్పటూరి వెంకటయ్య, మత్స్యకారులు వారి అనుచరులతో కలిసి టీడీపీలో చేరాయి. వారికి బొల్లినేని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రజాదీవెన యాత్రలో భాగంగా ఉదయగిరిలో పది రోజులపాటు 4,936 నివాసాలకు వెళ్లి ప్రజల కష్టాలు తెలుస కొన్నానన్నారు. దేవుడిపై ప్రమాణం చేస్తున్న టీడీపీ అధికారంలోకి రాగానే తొలుత ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతోపాటు పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను, రహదారులు మెరుగుపర్చి తాగునీటి కష్టాలు. శాశ్వతంగా తీరుస్తానన్నారు నియోజకవర్గంలో ఒక పరిశ్రమ ఏర్పాటు చేసి వలసల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. సర్పంచ్గా కూడా గెలవలేని వ్యక్తికి పోలీసు సెక్యూరిటీ అవసరమా అని ప్రశ్నించారు. 2024లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, ఓబులరెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాసులు సందానీ, నజీల్, మాబాషా, గూడూరు వెంకటేశ్వరరావు, బాషా తదితరులు పాల్గొన్నారు.

## కష్టాలు తీరాలంటే ప్రజా ప్రభుత్వం రావాలి

**- జనసేన జిల్లా అధ్యక్షుడు మన క్రాంత్ రెడ్డి.**



**నెల్లూరు మేజర్ న్యూస్:**ఈ రాష్ట్రంలో కష్టాలు తీరాలంటే జనసేన, టీడీపీ ప్రజా ప్రభుత్వం రావాలని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్లో జనం కోసం జనసేన , బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరో రెండు నెలల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర వైసీపీ పాలనలో అన్ని కష్టాలు, కన్నీళ్లే కనిపిస్తున్నాయన్నారు. విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచేశారని విమర్శించారు. కరెంటు బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని పింఛన్లు రద్దు చేసిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. చెత్త కు కూడా పన్ను విధించిన దుర్మార్గపు ప్రభుత్వం ఈ వైసీపీదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టె వెంకటేశ్వర్లు , టీడీపీ 11 డివిజన్ ఇంచార్జ్ నాగేంద్ర , జనసేన 11 డివిజన్ ఇంచార్జ్ సాయి సత్యేంద్ర , నగర కార్యదర్శి జీవన్ , తదితరులు పాల్గొన్నారు.